"నేను ఎందుకు చెబుతున్నానో కాస్త ఆలోచించు. నీ చెల్లెళ్ళ పెళ్ళి చెయ్యటానికి నువ్వు ఎంత కష్టపడ్డావు. నువ్వు తిన్నా, తినకపోయినా, వాళ్ళ పెళ్ళిళ్ళు అయితే అంతేచాలు అని ఆరాటపడలేదూ? నువ్వు చూస్తూనే వున్నావుగా. ఎంతమంది తల్లిదండ్రులు తమ కూతుళ్ళ పెళ్ళిళ్ళు కాకపోవటం చూసి విలపించటంలేదు? నీలాంటి ఉత్తముడూ, ఆదర్శపరుడు వున్నాడని తెలిస్తే, ఆడపిల్లల తండ్రులు రెక్కలు కట్టుకుని వాల్తారు."

"ముప్పై రెండేళ్ళు వచ్చాయని పెళ్ళి మానుకుంటున్నావు. ముప్పై యేళ్ళు వచ్చినా తమ పెళ్ళిళ్ళు కాలేదని యెందరో అమ్మాయిలు కుమిలి పోతున్నారు. నువ్వు పెళ్ళి చేసుకుంటే యెన్నో సమస్యల చిక్కుని విడదీసినవాడి వవుతావు."


"ఒక తండ్రి బరువునీ, ఆ అమ్మాయికి విముక్తినీ. ఆమె మూలంగా తన చెల్లెలి పెళ్ళి కూడా కాకుండా వుండిపోవడాన్నీ, నీలాగే ఆ అమ్మాయికి బాధ్యత వహించిన అన్న వుండివుంటే అతని బాధ్యతనీ—ఇందరి సమస్యల్ని తీర్చిన వాడివవుతావు" అన్నాను.

పురుషోత్తం తల ఎత్తి నా కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు: "నేను ఇంత దూరం ఆలోచించలేదు. నేను వివాహం చేసుకోవటం ఖాయం."

పురుషోత్తం లాంటి అబ్బాయిలు ఎందరో వున్నారు. వాళ్ళందరూ ఆలోచించాలి!

---

# సుబ్బారావు సిటీబస్సు



కె. జయరామం

**సిటీ బస్సులో నుంచి జవాన్ని తోసుకొంటూ క్రిందకుదిగాడు సుబ్బారావు**

అతన్ని దాటి ముందుకు వెళ్ళింది బస్సు. సుబ్బారావు రెండడుగులు వేశాడో లేదో ఉలిక్కిపడ్డాడు. అయ్యో—అప్రయత్నంగా అనుకొన్నాడు. కొంప మునిగింది అనుకొంటూ ఆత్రుతగా తలెత్తి చూశాడు. ఇంకా ఆ సిటీ బస్సు అల్లంత దూరంలోనే వుంది. అమాంతంగా పరుగుతీశాడు సుబ్బారావు. ఏమిటీయన ఇప్పుడే బస్సు దిగాడు మరల పరిగెత్తున్నాడేమిటి- అతనితోపాటు దిగిన జనం విస్తుపోయారు. సుబ్బారావు ఇదేమీ పట్టించుకోకుండా ఎలాగైతేనేం బస్సును అందుకోగలిగాడు. బస్సు నిండుగా ఉంది. డోర్ దగ్గర కూడా జనం ఉన్నారు. సుబ్బారావు కష్టపడి డోర్ అంది పుచ్చుకొన్నాడు. ఖాళీలేదు. "ఎక్కకయ్యా వెనుక నాలుగవ నెంబరు బస్సొస్తుంది దిగవయ్యా దిగు-" పైనుంచి అరిచాడు కండక్టర్. ఇవేమీ పరించుకొనే స్థితిలోలేడు సుబ్బారావు. ఇవన్నీ పట్టించుకొంటే ఇంకేమైనా ఉందా. ఆలస్యం చెయ్యకూడదు ఆలస్యంచేస్తే ప్రమాదం తను లోనికెళ్ళాలి. ఆఖరికి ఫుట్‌పాత్ ఎక్కేశాడు సుబ్బారావు. "ఇంకెక్కడికెళతావయ్యా లోపల ఖాళీ లేకేకదా మేము ఇక్కడ తగలడ్డాము-" విసుక్కున్నాడో ప్రయాణీకుడు. ప్లీజ్ "ఒక్కసారి లోనికెళ్ళనివ్వండి" అంటూ తోసుకు వచ్చేస్తున్న సుబ్బారావుని చూసి ప్రయాణీకులు ఆశ్చర్యపోయారు. సుబ్బారావు ఇంకేమీ గమనించటంలేదు. అతని కర్తవ్యం ఒక్కటే ఇందాక తను కూర్చున్న చోటికి చేరుకోవాలి ఏమాత్రం ఆలస్యం చెయ్యకూడదు. ఆలస్యమైతే అంతే మరి—అనుకొన్నాడు సుబ్బారావు. మొహం నిండా చమట పట్టేసింది. ప్లీజ్ కాస్త దారి ఇవ్వండి. ఇంకెక్కడి కొస్తా




ఓ ముసలమ్మ ఆవిడ యెవరయినా కావచ్చు. ఆవిడ సుగుణాలమీద మనం ఆధారపడలేం అంటాడు జార్జి బెర్నార్డ్‌షా. షా అలా చెప్పటానికి ప్రత్యేకమయిన హేతువు వుండి వుండాలి

నేను ఊరికి పోస్టుమాస్టర్‌గా వెళ్ళి మూడు నెలలయింది. అది బ్రాంచి పోస్టాఫీసు. కాబట్టి స్టాంపు వెండర్ దగ్గర నుంచి తపాలా బంట్రోతు వరకు నేనే. ఇక గ్రామస్తులు సహకార బుద్ధిగల వాళ్ళు కాబట్టి వాళ్ళే వచ్చి తమ కేమయినా వుత్తరాలొచ్చాయా? అని పరామర్శించి పోతూవుంటారు. వాళ్ళు తీసుకుపోగా మిగిలినవి నేను భోజనం చేసి పంచేస్తూంటాను.

రోజూ వచ్చే వాళ్ళలో అందరికంటె ముందుగా వచ్చే ముసలమ్మ మంగతాయారమ్మ. ఆ గ్రామ కాపురస్తురాలు. ఆవిడకు కొడుకులు, కూతుళ్ళు వున్నారు. కాస్త కలిగిన కుటుంబం- అంటే ఆస్తి పరంగా కాదుగాని జనాభాపరంగా అంతా కలిసే వుంటారు.

"నాకేమన్నా మనిఆర్డరు వచ్చిందా?" యిది ఆవిడ నా యింటి గడప తొక్కుతూ అడిగే ప్రశ్న.

ఎవరిదగ్గర నుంచి? అని నే నెప్పుడూ అడగలేదు. 'రాలేదమ్మా' అని సమాధానం చెప్పేవాడ్ని.

ఓసారి ఆవిడ అడుగుతుండగా వెనుక నిలబడ్డ కోదండం ఆవిడ వెళ్ళిపోయాక అన్నాడు. "ఈవిడకు మనియార్డరు ఎక్కడ నుంచి రావాలో తెలీదండీ. గత ఏడాది నుంచి చూస్తున్నాను. ఇదే వరస" అన్నాడు

ఈ మాట విన్న తరువాత ఆవిడ విషయంలో కుతూహలం పెరిగింది. పైగా ఆవిడ మా యింటి ఎదురుగావున్న పెంకుటింటి లోగిలిలో వుండటంవల్ల మరికాస్త శ్రద్ధ యెక్కువయింది.

మంగతాయారు కోడికూతతో లేస్తుంది. శీతాకాలమయినా చక్కగా చన్నీళ్ళతో

## సుబ్బారావు - సిటీ బస్

వయ్యా లోనికి. ఖాళీ లేవంటే వినవే అక్కడి వాళ్ళు విసుక్కొన్నారు. అది కాదు సార్ అదికాదు సార్-నీళ్ళు నమిలాడు సుబ్బారావు. వీలు చూసుకొని ఎలాగో వారిని తప్పించుకుని ముందుకు నడిచాడు. తను ఇందాక కూర్చున్న సీటు అదికాదు.... అదే..అదే..కంగారులో ఓ పల్లెటూరావిడ కాళ్ళు తొక్కేశాడు. ఓయమ్మో కాళ్ళు తొక్కేసినాడే కళ్ళు కనపడటంలేదేటి- దండకం మొదలుపెట్టిందావిడ. బిక్క చచ్చిపోయాడు సుబ్బారావు ఇలాంటివి పట్టించుకోడానికిది సమయం కాదనుకొన్నాడు. అలాగే తోసుకొంటూ తను యిందాక కూర్చున్న సీటు దగ్గరికి చేరుకొన్నాడు అటూ యిటూ పరికించి చూస్తున్నాడు సుబ్బారావువాలకంచూచి ఆ సీట్లో వాళ్ళకు అనుమానం వచ్చింది. ఏమిటయ్యా అలా చూస్తున్నావ్ అడిగాడు ఆ సీట్లో అతను. మరేం లేదుసార్....మరేం లేదుసార్ అటూ,యిటూ పరికించి చూస్తున్నాడు. అంతే-ఒక్కసారిగా అతనికళ్ళు మెరిశాయి. అమ్మయ్య తన అదృష్టం బాగుంది పర్వా లేదు తను లేచినవేళ మంచిదే అనుకొంటూ అప్పటివరకూ పడ్డ శ్రమంతా మర్చిపోయి ఒక్కసారి మనసులోనే దేవుణ్ని అభినందించుకొని ఆమాంతంగా వంగుని చేతులోకి తీసుకొన్నాడు. అది....అది-సుబ్బారావు ఆ రోజే బజారులో కొనుక్కొన్న హేండ్‌కర్చీఫ్.